# RAMAKRISHNA MISSION

(A branch centre of Ramakrishna Mission, PO Belur Math, Dt. Howrah, WB - 711202 )
Sitanagaram, Guntur Dist – 522 501. Ph: 08645 - 272248, 272656
City Centre: Gandhinagar, Vijayawada - 520 003. Ph: 0866 – 2570799/9985539422
E-mail: rkmvijay@gmail.com Web Site: www.rkmissionvijayawada.org


26-10-2011

**గౌరవనీయులైన ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్**

విషయము : - స్వామి వివేకానంద 150వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా
"జాగృతి" సాంస్కృతిక పోటీలు - రామకృష్ణమిషన్, విజయవాడ

వ్యక్తిత్వ నిర్మాణాన్ని, మానవత్వపు విలువలను అందించే వివేకానందుని సందేశం, యువతరానికి అందించే పలు కార్యక్రమాలు విజయవాడ రామకృష్ణమిషన్ నిర్వహిస్తుంది.

ఆ కార్యక్రమాలలో భాగంగా "జాగృతి" అనే పోటీలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకొరకు ఏర్పాటు చేయబడుచున్నవి. ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులందరూ ఇందులో పాల్గొనవచ్చును.

ప్రథమ స్థాయిలో వ్రాతరూపంలో క్విజ్ జరుపబడును. ఈ వ్రాత క్విజ్ అతి సులభమైనది. స్వామి వివేకానందులవారి బోధనలు కలిగిన తెలుగు పుస్తకము "నా భారతం అమర భారతం" ఈ పరీక్షకు ఆధారము. ఇందులో పాల్గొనే ప్రతి విద్యార్థి రూ.10/- ప్రవేశ రుసుము చెల్లించి వారి వారి పేర్లను ఆయా పాఠశాలలో నమోదు చేసుకొనవలెను. "నా భారతం అమర భారతం" పుస్తకం, క్విజ్ ప్రశ్నాపత్రం మీ పాఠశాల ద్వారా అందజేయబడును. పై పుస్తకాన్ని విద్యార్థులు పూర్తిగా చదివి సమాధానాలు వ్రాయవలసి వుంటుంది.

* ఈ పోటీలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఈ పేజీ వెనుక ఇవ్వబడ్డాయి.

* నోటీస్‌బోర్డ్‌లో ఉంచుటకు ఒక ప్రత్యేక పోస్టరు జతపరచటమైనది.

ఎక్కువ మంది విద్యార్థులు ఉత్సాహంగా ఇందులో పాల్గొని, స్వామి వివేకానంద భారతజాతికి ఇచ్చిన అమూల్య సందేశం విద్యార్థులకు అందించి, ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్‌లు ఇతోదికంగా తమవంతు బాధ్యతలను నిర్వహించగలరని మనవి చేస్తున్నాము.

అభినందనలతో,

భగవత్సేవలో

**స్వామి శశికాంతానంద**

కార్యదర్శి